




# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

మంగళవారం,
మార్చి 17,2026

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-


## ముస్లింలకు అండగా ఉంటాం

- వక్ఫ్ ఆస్తులను కాపాడుతాం
- 21 నెలల్లో ముస్లింలకు అనేక సంక్షేమ పథకాలు అందించాం
- బెజవాడ నుంచే హజ్ యాత్రకు
- ఇఫ్తార్ విందులో చంద్రబాబు ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహణ

విజయవాడ,:ముస్లింలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, వారి సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. ఇమామ్, మౌజన్‌లకు ఇచ్చే గౌరవ వేతన బకాయిలు రూ.45 కోట్లు వెంటనే విడుదల చేస్తామని చెప్పారు. రాజధాని అమరావతిలో నూతనంగా 'హజ్ హౌస్' నిర్మిస్తామని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత గత 21 మాసాల్లో ముస్లింలకు అనేక సంక్షేమ పథకాలు అందించామని తెలిపారు. శనివారం విజయవాడలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో సీఎం పాల్గొన్నారు. తొలుత ముస్లిం సోదరులతో కలిసి ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. కడపలో అసంపూర్తిగా ఉన్న హజ్ హౌస్‌ను త్వరలో పూర్తిచేసి






## అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధికి ముందడుగు

- ప్రపంచంలోనే అభివృద్ధి చెందిన ప్రాంతంగా గుర్తింపు తెచ్చేందుకు సర్కారు కృషి
- అందుకే తెలంగాణ రైజింగ్2047 విజన్ డాక్యుమెంట్‌కు శ్రీకారం
- అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా గవర్నర్ శివప్రతాప్ శుక్లా
- రెండేళ్లుగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి చర్యలు
- ప్రజా భాగస్వామ్యంతో భవిష్యత్ తెలంగాణ నిర్మాణం
- క్యూర్, ప్యూర్, రేర్‌తో వికేంద్రీకృత వ్యూహం అమలు



హైదరాబాద్: 'దేశంలోనే కాదు, ప్రపంచంలోనే అభివృద్ధి చెందిన ప్రాంతంగా తెలంగాణకు గుర్తింపు తెచ్చేందుకు ప్రభుత్వం పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతోంది. ఈ దిశగా బలమైన పునాదులు వేసేందుకు ఎన్నో సంస్కరణలు, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టింది. ఇదే లక్ష్యంతో తెలంగాణ రైజింగ్2047 విజన్‌కు శ్రీకారం చుట్టింది. దేశ పురోగతిలో ప్రధాన భూమిక పోషించే స్థాయికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పెరిగేలా చర్యలు చేపట్టింది..'అని గవర్నర్ శివప్రతాప్ శుక్లా చెప్పారు. రాష్ట్రం ఏర్పాటుకు ప్రాణాలు అర్పించిన వారి త్యా గాలను స్మరిస్తూ, వారిని గౌరవిస్తూ ప్రభుత్వం ప్ర జా పాలన స్ఫూర్తిని కొనసాగిస్తోంది. అమలు చేసే ప్రతి పథకం, ప్రతి విధానం, ప్రతి కార్యాచరణలో ప్రజల ఆత్మగౌరవం, సంక్షేమం, సామాజిక సమానత్వాన్ని ప్రభుత్వం పాటిస్తుందని విశ్వసిస్తున్నా.



## చంద్రబాబు కోసమే సునీత ఆరాటం

- ఆధారాలతో సహా నిలదీసిన వైఎస్ అవినాష్‌రెడ్డి
- వివేకా లేఖను బయట పెట్టకపోవడం నేరం కాదా?
- హంతకుడు దస్తగిరి బెయిల్ రద్దుకు ఎందుకు పట్టుబట్టడం లేదు?
- హత్య చేసిన వాడికి అండగా నిలబడతారా?
- ఎందుకని చంద్రబాబుకు, దస్తగిరికి, సునీతకు లూథ్రా ఒక్కడే న్యాయవాది?

న్యూఢిల్లీ: మాజీ మంత్రి వైఎస్.వివేకానంద రెడ్డి హత్య కేసులో వాస్తవాలను పక్కదోవ పట్టించి, చంద్రబాబుకు రాజకీయ లబ్ధి చేకూర్చడమే లక్ష్యంగా విచారణ సాగుతోందని వైఎస్సార్‌సీపీ ఎంపీ వైఎస్.అవినాష్‌రెడ్డి ఆరోపించారు. సోమవారం న్యూఢిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈ కేసులో సునీత అనుసరిస్తున్న ద్వంద్వ వైఖరిని, సీబీఐ విచారణలో ఉన్న లొసుగులను ఆధారాలతో సహా ఎండగట్టారు. 'హత్య చేశానని ఒప్పుకున్న

2లో

## ఇరాన్‌పై బాంబుల వర్షం



- డ్రోన్ ఫ్యాక్టరీలే లక్ష్యంగా దాడులు
- దెబ్బతిన్న ఇరాన్ రెడ్‌క్రాస్ సొసైటీ క్లినిక్
- తీవ్రస్థాయిలో ఇరాన్ ప్రతీకార దాడులు
- అధునాతన సెజ్జిల్ క్షిపణుల ప్రయోగం
- యూఏఈలో పారిశ్రామిక జోన్‌పై దాడి

దుబాయ్:పశ్చిమాసియాలో యుద్ధ కల్లోలం తీవ్రస్థాయిలో కొనసాగుతూనే ఉంది. ఇజ్రాయెల్‌అమెరికా సోమవారం కూడా ఇరాన్‌పై భారీగా దాడులు కొనసాగించాయి. రాజధాని టెహ్రాన్‌తో పాటు ఇస్ఫహాన్ తదితర నగరాలపై ఎడతెరిపి లేకుండా క్షిపణులు, బాంబుల వర్షం కురిపించాయి. వందలాది లక్ష్యాలపై



## అసెంబ్లీ వారం రోజులు కూడా నడవదు

- అసెంబ్లీ షెడ్యూల్‌పై హరీష్ రావు విమర్శలు
- పండుగలతో పనిదినాలు తగ్గాయని ఆరోపణ
- బడ్జెట్ చర్చకు సమయం సరిపోదన్న అభిప్రాయం
- ఆదివారం సభకు తమకు అభ్యంతరం లేదన్న హరీష్ రావు

తెలంగాణ శాసనసభ బడ్జెట్ సమావేశాల నిర్వహణ తీరుపై బీఆర్ఎస్ సీనియర్ నేత హరీష్ రావు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ప్రభుత్వం ప్రకటించిన షెడ్యూల్‌లో పనిదినాలు చాలా తక్కువగా ఉన్నాయని, ఇది ప్రజా సమస్యలపై చర్చను నీరుగార్చడమేనని ఆయన ఆరోపించారు. ఈ నెల 30వ తేదీ వరకు సమావేశాలు నిర్వహిస్తామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, వాస్తవానికి సభ నడిచేది వారం రోజులు కూడా ఉండదని హరీష్ రావు పేర్కొన్నారు. సమావేశాల మధ్యలో ఉగాది, రంజాన్, శ్రీరామనవమి వంటి పండుగలతో పాటు రెండు ఆదివారాలు వస్తున్నాయని, ఆ ఐదు సెలవు దినాలను మినహాయిస్తే చర్చకు చాలా తక్కువ సమయం మిగులుతుందని ఆయన గణాంకాలతో సహా వివరించారు.

2లో

## పొట్టి శ్రీరాములు మన గుండెల్లో ఉన్నారు

- అమరజీవి పొట్టి శ్రీరాములు భారీ కాంస్య విగ్రహం ఆవిష్కరణ
- పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని ఆవిష్కరించిన సీఎం
- పొట్టి శ్రీరాములు మన గుండెల్లో ఉన్నారు: పవన్



2లో




## ఎల్‌పీజీ సంక్షోభంపై రాజ్యసభలో రచ్చ

- ప్రభుత్వ వైఖరిపై కాంగ్రెస్ నేత మల్లిఖార్జున ఖర్గే ధ్వజం
- ఖర్గేపై ఎదురుదాడికి దిగిన జేపీ నడ్డా




## సీతారాముల కళ్యాణ మహోత్సవానికి ప్రముఖులకు ఆహ్వానం

- మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్- డాక్టర్ రమేష్ సాగర్ కు ఆహ్వాన పత్రాన్ని అందించిన ఆలయ కమిటీ చైర్మన్

- సీతారాముల కళ్యాణాన్ని వీక్షించడం వివాహ జీవితంలో ఆధ్యాత్మిక ప్రగతిని కలిగిస్తుంది -- కర్నే ప్రభాకర్

- లోక కళ్యాణం కోసం భక్తిభావంతో నిర్వహించే పవిత్రమైన ఉత్సవం -- డా" రమేష్ సాగర్

- కర్నే ప్రభాకర్ కృషివల్లే ఆలయ పునర్నిర్మాణం - ఆలయ చైర్మన్ వడ్డేపల్లి రాములు



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో శ్రీరామనవమి సందర్భంగా ప్రతి సంవత్సరం చైత్ర శుద్ధి నవమి రోజున అత్యంత వైభవంగా నిర్వహించే సీతారాముల కళ్యాణ మహోత్సవానికి హాజరుకావాలని గ్రామ ప్రముఖులు మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్, భారతీయం చైర్మన్ డాక్టర్ రమేష్ సాగర్ లను ఆహ్వానించి వారిని శాలువాతో సత్కరించి, సీతారాముల కళ్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రాన్ని అందించిన ఆలయ కమిటీ చైర్మన్ వడ్డేపల్లి రాములు సగర, ఆలయ కమిటీ సభ్యులు ముగుదల సత్తయ్య గౌడ్, తెలంగాణ బిక్షం, తదితర సభ్యులు పాల్గొన్నారు



## శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ పునర్నిర్మానానికి నాయి బ్రాహ్మణులు ఏకం కావాలి

అమ్మవారికి నూతన శోభను తీసుకువచ్చే పవిత్రకార్యం


-- విరాళాలు, నిర్మాణ సామాగ్రితో ముందుకు రావాలి.!

ఆలయం పునరుద్ధిరించడానికి దాతలు ముందుకు రావాలి - ఆలయ కమిటీ చైర్మన్ రాపర్తి రవీందర్ నాయి



వనస్థలిపురం వార్త మిర్రర్ ప్రతినిధి


వనస్థలిపురం సాహెబ్ నగర్ సామానగర్ కాలనీలో వనస్థలిపురం నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో 2011లో నిర్మాణం చేపట్టిన శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయం నాటి నుంచి అమ్మవారికి నిత్య పూజలు చేస్తూ ఘనంగా బోనాల మహోత్సవాలను నిర్వహిస్తూ నాటి నుంచి అంచెలు అంచెలుగా అమ్మవారి ఆలయాన్ని అభివృద్ధి చేసుకుంటూ వస్తున్నామని తెలిపారు. నేడు నాయి బ్రాహ్మణుల కోరికలు తీర్చే దయామయి, శక్తి స్వరూపిణి అయిన శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో వారి అనుగ్రహంతో మేము మా వ్యాపారాల తో సంతోషంగా ఉన్నామని తెలుపుతూ నేడు ఆలయాన్ని వాస్తు, శాస్త్ర పద్ధతుల ప్రకారం నూతన శోభను తీసుకువచ్చే పవిత్ర కార్యం చేపడుతున్నామని ఆలయాన్ని పునర్మిస్తున్నామని ఈ పునర్నిర్మాణానికి నాయి బ్రాహ్మణులు ఏకమై ముందుకు రావాలని విరాళాల ద్వారా నిర్మాణ సామాగ్రి ద్వారా నాయి బ్రాహ్మణులు సహకరించాలని ఆలయ కమిటీ అధ్యక్షులు రాపర్తి రవీందర్ నాయి తెలిపారు



## జగిత్యాల లో సంచార జాతులు-సమగ్ర సర్వే"పుస్తకావిష్కరణ

వార్త మిర్రర్ జగిత్యాల ప్రతినిధి మార్చి 16జగిత్యాల పట్టణం లోని 9వ వార్డులో వార్డ్ కౌన్సిలర్ వానరాశి తిరుమలయ్య సహకారంతో జరిగిన ముందస్తు ఉగాది వేడుకల కార్యక్రమంలో భాగంగా సామాజిక సమరసత వేదిక జిల్లా శాఖ ఆధ్వర్యంలో" సంచార జాతులు-సమగ్ర సర్వే"పుస్తకావిష్కరణ చేయటం జరిగింది. సామాజిక సమరసత కార్యకర్తలు తెలంగాణ అన్ని ప్రాంతాల్లోని దాదాపు 32 సంచల జాతుల ఆర్థిక సామాజిక స్థితిగతుల గురించి సర్వే చేసి వారి సమస్యలకు పరిష్కారాన్ని సూచిస్తూ ఒక పుస్తకంగా ప్రచురించి దాన్ని ప్రభుత్వానికి కూడా అందజేయడం జరిగిందని ఈ సందర్భంగా వక్తలు తెలియజేశారు. ప్రధాన వక్తగా సాయి మధుకర్ పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చిట్ల గంగాధర్, ఉపాధ్యక్షులు సోమిరెడ్డి భూమారెడ్డి, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు బొందుకూరి శ్రీనివాస్, ఇల్లెందుల పురుషోత్తం, విశ్వకర్మ సత్సంగ్ అధ్యక్షులు వంగల భాస్కరాచారి, అనుపురం శ్రీధర్, మానాల కిషన్, నల్ల నారాయణరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ రామలింగేశ్వర స్వామి దశమ వార్షిక బ్రహ్మోత్సవాల సందర్బంగా డా, రమేష్ సాగర్ కు ప్రత్యేక ఆహ్వానం



హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి

సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రతి సంవత్సరం చైత్ర శుద్ధి నవమి శ్రీరామనవమి సందర్భంగా అత్యంత వైభవంగా నిర్వహించే సీతారాముల కళ్యాణ మహోత్సవానికి హాజరుకావాలని ప్రముఖ వైద్యులు, భారతీయం చైర్మన్, వివేకానంద మెడికల్ సెంటర్ నిర్వాహకులు డాక్టర్ రమేష్ సాగర్ ని మర్యాదపూర్వకంగా సన్మానించి సీతారాముల కళ్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రాన్ని అందించిన



ఆలయ చైర్మన్ వడ్డేపల్లి రాములు సగర, ఆలయ కమిటీ సభ్యులు మోగుదాల సత్తయ్య గౌడ్, డాక్టర్ రమేష్ సాగర్ మాట్లాడుతూ లోక కళ్యాణం కోసం, భక్తి భావంతో నిర్వహించే ఈ పవిత్రమైన సీతారాముల కళ్యాణ మహోత్సవానికి నేను హాజరవుతానని తెలిపారు, ఇలాంటి పవిత్రమైన కార్యానికి గ్రామంలోని యువతని యువజన సంఘాలని గ్రామంలోని కుల సంఘాలను కూడా ప్రత్యేకంగా ఆహ్వానించి ఈ పవిత్ర కార్యంలో గ్రామంలోని ప్రతి ఒక్కరూ పాల్గొనేలా చూడాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మెడికల్ సెంటర్ నిర్వాహకులు, గొల్లూరి శివానంద్ సాగర్ తదితరులు పాల్గొన్నారు

# తాజ్ పూర్ గ్రామ అభివృదే లక్ష్యంగా సొంత నిధులతో గ్రామ సుందరీ కరణ.

## గ్రామ పారిశుద్ధ్య మౌలిక సదుపాయాల కల్పనకు సర్పంచ్ ర్యాకల సంతోష- శ్రీనివాస్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

భవనగిరి మండలం తాజ్ పూర్ గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష- శ్రీనివాస్ గ్రామ పంచాయతీ ఎన్నికల అనంతరం నుంచి గ్రామ అభివృద్ధికై గ్రామ స్వచ్ఛతకై ప్రభుత్వ నిధుల కంటే వారి సొంత నిధులతోటే అనేక కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప విషయంగా భావిస్తున్నారు గ్రామ ప్రజలు, కానీ సర్పంచ్ వారి భర్త సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ లక్ష్యం మాత్రం జిల్లాలోనే ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో వారు చేస్తున్న కార్యక్రమాలు రాష్ట్రంలోనే ఉత్తమ గ్రామ పంచాయతీగా పేరు రావచ్చనేది ఇటు పత్రికలు, జిల్లా అధికారులు, జిల్లా ప్రజాప్రతినిధుల నూట ఇదే మాట.! 1,పారిశుద్ధ్య మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తూ గ్రామంలో ప్రతి ఇంటికి తడి చెత్త, పొడి చెత్త డబ్బాల పంపిణీ, 2,గ్రామ కాలనీలో చెత్తాచెదారాన్ని రోడ్లపై వేయకుండా చెత్త డంపింగ్ లోనే వేయాలని ప్రతి కాలనీకి చెత్త డంపింగ్ బాక్సుల ఏర్పాటు 3,ప్రభుత్వ పాఠశాలలు బలోపేతంకై పాఠశాల లో డిజిటల్ స్క్రీన్ ఏర్పాటు చేసి డిజిటల్ పాఠశాలగా ఏర్పాటు చేయడం4, గ్రామ ప్రజలు ఆధ్యాత్మిక వైపు నడిచేలా గ్రామ దేవాలయాల మౌలిక వసతుల కల్పనకు కృషి5, గ్రామంలోని విద్యార్థిని, విద్యార్థులు ఉన్నత విద్య అభ్యసించాలని 10వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు పరీక్ష మెటీరియల్స్ ను అందిస్తూ వారికి రవాణా ఖర్చులను అందజేయడం విద్యను బలోపేతం చేయడం6, పాఠశాల స్వయం పరిపాలన దినోత్సవం లో విద్యార్థుల కు సొంత నిధులచే ప్రోత్సాహక బహుమతులు అందించి విద్యార్థులలో నూతన ఉత్సాహాన్ని అందియ్యడం7, కులమతాలకతీతంగా సొంత నిధులచే పీర్ల పండుగను,రంజాన్ ఇఫ్తార్ విందును ఏర్పాటు గ్రామ మైనార్టీల మన్ననలను పొందిన నేత.!8, గ్రామంలో వృద్ధాప్యంతో కానీ అనారోగ్యంతో కానీ మరణించిన ప్రతి వ్యక్తికి వారి సొంత నిధులచే అత్యవసర దహన సంస్కారాలకు 5000/- రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్న ఘనత వారిదే.!9, గ్రామ ప్రధాన రహదారులపై మొలిచిన పిచ్చి చెట్లను, సొంత నిధులచే జెసిబి తో గ్రామ ప్రధాన రహదారులను అందంగా తీర్చిదిద్దుతున్న ఘనత కూడా వారిదే..!10, గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వ ఉపాధ్యాయులను, ప్రభుత్వ అధికారులను, గ్రామ పారిశుద్ధ్య కార్మికులను వారి సొంత నిధులచే సన్మానిస్తూ





గ్రామ అభివృద్ధిలో వారిని మమేకం చేస్తున్న నేత,11, గ్రామ ప్రజల ఆరోగ్యమే ముఖ్యమని ఆయుష్మాన్ భారత్ హెల్త్ సెంటర్ ని సొంత నిధులతో ప్రారంభించిన సర్పంచ్ నేటి ప్రభుత్వంలో ఏర్పాటయి వందరోజుల లోపే "విధ్వంస గ్రామ పాలన ను వికాసం వైపు" నడిపిస్తున్న ర్యాకల సంతోష- శ్రీనివాస్ లను అభినందించాల్సిన విషయం ఈ తాజ్ పూర్ గ్రామ పంచాయతీ పాలన పై వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గణేష్ సాగర్ ప్రత్యేక కథనం

# 59 వ డివిజన్ లక్ష్మీ నగర్ లో భూగర్భ డ్రైనేజీ పునర్ నిర్మించాలన్న ఎమ్మెల్యే

## త్వరలోనే అంచనాలను సిద్ధం చేస్తామన్న మున్సిపల్ అధికారులు

## మాజీ కార్పొరేటర్ సిద్దాల బీరప్ప నేతృత్వంలో అధికారులను కలిసిన కాలనీవాసులు



బాలాపూర్, వార్త మిర్రర్

జిల్లెల్ గూడ 59వ డివిజన్ పరిధిలోని ఆర్.ఎన్. రెడ్డి నగర్ లక్ష్మీ నగర్ కాలనీలో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ దెబ్బతిన్న సమస్యపై కాలనీ ప్రతినిధులు మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి



సబితా ఇంద్రారెడ్డి ని కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ , సూపరింటెండెంట్ ఇంజనీర్ లను తక్షణమే చర్యలు తీసుకుని డ్రైనేజీ వ్యవస్థను పునర్నిర్మించాలని సూచించారు. అధికారులు త్వరలోనే ఎస్టిమేషన్ సిద్ధం చేసి పనులు ప్రారంభిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం మాజీ కార్పొరేటర్ సిద్దాల బీరప్ప ఆధ్వర్యంలో మున్సిపల్ అధికారులను కలిశారు . కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి, జనరల్ సెక్రటరీ నిరంజన్ రెడ్డి, ట్రెజరర్ రవికుమార్ తో పాటు కాలనీ పెద్దలు గట్టు నరసింహ, సూర్యనారాయణ, కిరణ్ రెడ్డి, రంజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో రెండు మొక్కజొన్న కేంద్రాలను ఏర్పాటు చేయాలి

## శివాజీ రైతు గోనె రెడ్డి సంఘం రాయికల్ ఆధ్వర్యంలో తహసీల్దారు కి వినతి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 16శివాజీ రైతు గోనె రెడ్డి సంఘం రాయికల్ రైతుల ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్న రైతు భరోసా నిధులు, ఈ యాసంగి పంట రైతు భరోసా నిధులను ఏలాంటి జాప్యం లేకుండా వెంటనే చెల్లించాలని, మండల కేంద్రంలో రెండు మొక్కజొన్న కేంద్రాలను ఏర్పాటు చేయాలని, తహసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ దేవదాసు కి వినతిపత్రం సమర్పించినారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు కుంబల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రైతు భరోసా నిధుల విడుదల జాప్యము కారణంగా రైతులు ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే పెండింగ్లో ఉన్నటువంటి, ఈ సీజన్ రైతు భరోసా నిధులను విడుదల చేయాలని అదేవిధంగా రాయికల్ మండల కేంద్రంలో రెండు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరినారు. మండలంలోని రైతులు ఈ సీజన్లో ఎక్కువగా మొక్కజొన్న పంటను సాగు చేసినారు కావున ఎక్కువ పంట దిగుబడి వచ్చేటువంటి అవకాశం ఉన్నందున, రాయికల్ మండలానికి ప్రక్కన ఉన్నటువంటి మండలాలైన మేడిపల్లి, మల్లాపూర్, సారంగాపూర్ మండలాలకు చెందినటువంటి రైతులు కూడా వారు పండించినటువంటి మొక్కజొన్న ల కొనుగోలుకు రాయికల్ కు వస్తున్నారు. వారికీ ఒక కొనుగోలు కేంద్రము సరిపోక రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కావున ఈ సీజన్లో రెండు మొక్కజొన్న కేంద్రాలు ఏర్పాటు చేసి తగు సరైన వసతులను కల్పించాలని వారు ప్రభుత్వాన్ని కోరినారు. ఈ కార్యక్రమంలో సంఘం కోశాధికారి కడపటి రాజేందర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు జిల్లాల గంగారెడ్డి, దమ్మా



గంగారెడ్డి, జిల్లాల రాజారెడ్డి, పాతూరు జలపతి రెడ్డి, బోడుగం ముత్యం రాజు రెడ్డి, కుర్మ మహిపాల్ రెడ్డి, పాతూరి సురేష్ రెడ్డి, కడపటి మోహన్ రెడ్డి, పటేల్ గోపాల్ రెడ్డి, కుంభాల సంతోష్ రెడ్డి , జిల్లాల పెద్ద గంగారెడ్డి లు పాల్గొన్నారు.



# వేసవిలో ప్రయాణికులకు ఊరట

**- అంబలి కేంద్రాన్ని ప్రారంభించిన ఉప్పల ట్రస్ట్ చైర్మన్**

**- ఉప్పల వెంకటేష్**

కల్వకుర్తి మార్చి 16 వార్త మిర్రర్ ప్రతినిధి:– బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ కల్వకుర్తి బస్టాండులో అంబలి కేంద్రం మరియు చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ మరియు ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో కల్వకుర్తి మున్సిపల్ పట్టణంలోని ప్రయాణికుల ప్రాంగణం వద్ద ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ.. వేసవి కాలంలో దూర ప్రాంతాల నుండి వచ్చే ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు అంబలి కేంద్రం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి డైరెక్టర్ గంప వెంకటేష్, పాపిశెట్టి రాము, గంధం ప్రసాద్, దాచేపల్లి శ్రీనివాసులు, సూర్యప్రకాష్ రావు, భావండ్ల మధు, మనోహర్ రెడ్డి, దారమోని గణేష్, పూరి రమేష్, సుశీల, ఈశ్వరయ్య, వెంకటయ్య, వెంకటేష్, పోల నరేష్, శివ, నరసింహ, శ్రీనివాసులు అలాగే వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, కల్వకుర్తి మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, వార్డు సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## దేవాలయ ఉత్సవాల విజయవంతానికి నూతన కమిటీ ఎంపిక

కల్వకుర్తి మార్చి 16 వార్త మిర్రర్ ప్రతినిధి:– ఊర్కొండ మండలంలోని మాధారం గ్రామంలో ప్రాచీనమైన శ్రీ శివపార్వతి సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో ప్రతి సంవత్సరం శ్రీ రామనవమి సందర్భంగా బ్రహ్మోత్సవాలు, కళ్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోంది. ఈ ఏడాది జరగనున్న శ్రీ రామనవమి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు గ్రామస్థుల సమక్షంలో నూతన ఉత్సవ కమిటీని ఏర్పాటు చేశారు. గ్రామస్థుల ఏకాభిప్రాయం మేరకు పాపిశెట్టి చంద్రమోహన్ ను కమిటీ చైర్మన్‌గా ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులుగారాజేశ్వర్ జి, రాముల, రాజేందర్ గౌడ్, వీర రెడ్డి, కిష్టయ్య, ఈశ్వరయ్య, ప్రేమ్, హుస్సేన్, రాజు గౌడ్, బోల్గం దివాకర్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, మల్లయ్య, నిరంజన్, శంకర్ గౌడ్, గణేష్, శ్రీను, రవీందర్, శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, నరేష్, సురేందర్, నగేష్ లను సభ్యులుగా నియమించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేస్తూ, రాబోయే శ్రీ రామనవమి ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు

## కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటికీ చేరవేయాలి- బిజెపి నేత ఆంగోత్ కృష్ణ నాయక్

మహేశ్వరం వార్త మిర్రర్ ప్రతినిధి మార్చి 16



మహేశ్వరం మండల బిజెపి గిరిజన మోర్చా అధ్యక్షులు ఆంగోత్ కృష్ణ నాయక్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రతి గ్రామంలో ఇంటింటికి తెలపాలని అన్నారు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న జాతీయ హైవే రోడ్లు, ప్రతి గ్రామాల్లో సిసి రోడ్లు, ప్రతినెల రేషన్ బియ్యం, పి ఎం కిసాన్, అంగన్వాడి సెంటర్లలో గర్భిణీలకు, చిన్నారులకు పౌష్టికాహారం పంపిణీ చేస్తున్న అనేక పథకాలను ప్రతి ఇంటికి తెలవాలని తెలిపారు. అదే విధంగా దేశ భద్రత, దేశ ప్రజల రక్షణ, విద్య, వైద్యం అన్ని రంగాల్లో ప్రపంచంలోనే మన దేశం దినదిన అభివృద్ధి జరుగుతుందని ఆ కృషి మన ప్రధాని నరేంద్ర మోడీ అని తెలిపారు. కేంద్ర సంక్షేమ పథకాలను ప్రజల్లో తీసుకెళ్లి, తెలంగాణ ప్రజలను చైతన్యపరిచి రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో బిజెపి జెండా ఎగరవేయాలని తెలిపారు



## విద్యార్థులకు అగ్ని ప్రమాదాల పై అవగాహన

కల్వకుర్తి మార్చి 16 వార్త మిర్రర్ ప్రతినిధి:– కల్వకుర్తి పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో సోమవారం ఫైర్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఫైర్ మాక్ డ్రిల్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గిరిధర్ రెడ్డి హాజరై విద్యార్థులకు అగ్ని ప్రమాదాల వల్ల కలిగే నష్టాలను తెలియజేశారు. అలాగే అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ఎలా అప్రమత్తంగా ఉండాలి, అగ్ని నుంచి ఎలా రక్షించుకోవాలి మరియు ఇతరులకు ఎలా సహాయం చేయాలనే అంశాలపై అవగాహన కల్పించారు. ఫైర్ సిబ్బంది అగ్ని ప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రాక్టికల్‌గా చూపిస్తూ మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని విద్యార్థులు ఆసక్తిగా వీక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్యులు సేవకుల రాజు, ఆచార్యులు, మాతాజీలు, ఫైర్ డిపార్ట్మెంట్ అధికారులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎన్నికల హామీలు వెంటనే అమలు చేయాలి బీజేపీ నాయకుల వినతిపత్రం



సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 16: ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ బీజేపీ నాయకులు సోమవారం మారేడ్పల్లి తహసిల్దార్ కార్యాలయం అధికారులకు వినతిపత్రం సమర్పించారు. బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు బిజెపి తార్నాక డివిజన్ అధ్యక్షులు ఉపేందర్ యాదవ్, స్థానిక నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేస్తూ తాసిల్దార్ కార్యాలయంలో అధికారులను కలిసి తమ డిమాండ్లను తెలియజేశారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ప్రకటించిన పలు సంక్షేమ పథకాలు ఇప్పటికీ అమలులోకి రాకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఉపేందర్ యాదవ్ పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెన్షన్ల పెంపు, నిరుద్యోగ భృతి, మహిళలకు ఆర్థిక సహాయం, గృహ నిర్మాణ పథకాలు, రైతులకు అందించాల్సిన సహాయం వంటి పథకాలను త్వరితగతిన అమలు చేయాలని కోరారు. ప్రభుత్వం హామీల అమలులో నిర్లక్ష్యం కొనసాగిస్తే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని బీజేపీ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వెంకటేష్ గౌడ్, పోచయ్య యాదవ్, అనిత, వీరన్న, సుబ్బారావు, కరుణాకర్ తో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూతనంగా ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న దోనూరి జైపాల్ రెడ్డి**



సంస్థాన్ నారాయణపురం, మార్చి 16( వార్త మిర్రర్ ): సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలోని అల్లందేవిచేర్వు గ్రామంలో నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం చేయడం. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న దోనూరి జైపాల్ రెడ్డి విచ్చేసి నూతన ఇందిరమ్మ ఇల్లు ని ప్రారంభించడం జరిగింది. వారు మాట్లాడుతుకాంగ్రెస్ పార్టీ అంటే పేదల పార్టీ ,బలహీన వర్గాల కోసం పనిచేసే పార్టీ ఎంతో గొప్పగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరుగుతున్నది వారు అన్నారు. లబ్ధిదారులు అంతటి దాసు విజయ మాట్లాడుతూ ప్రజా పాలనలో మాకు సొంతింటి కల నెరవేరిందని ఆనందం వ్యక్తం చేసినారు. ఈ కార్యక్రమం లో గ్రామశాఖ అధ్యక్షులు శేఖర్ యాదవ్,వార్డ్ మెంబర్ లింగస్వామి దామోదర్, రాజు,శ్రీను మల్లయ్య,నరసింహ, మహేష్, భగవంతు, అరుణ్ కుమార్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు , గ్రామ పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ టి. వెంకట రామరావుకు అశ్రు నివాళి

**శాస్త్రోక్తంగా ద్వాదశ దిన కర్మ కార్యక్రమాలు నిర్వహణ**



సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 16:

డాక్టర్ టి. వెంకట రామరావు ఆత్మశాంతిని కాంక్షిస్తూ నిర్వహించిన ఉదక శాంతి ద్వాదశ దిన కర్మ కార్యక్రమాలు సోమవారం భక్తిశ్రద్ధలతో ముగిశాయి. ఈ కార్యక్రమాలను ఆయన పెద్దనాన్న కుమారుడు, సీనియర్ జర్నలిస్టు డాక్టర్ జితేందర్ రావు తనుగుల ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నిర్వహించారు. డాక్టర్ వెంకట రామరావు అంత్యక్రియల నుండి ద్వాదశ దిన కర్మకాండల వరకు అన్ని కార్యక్రమాలను కుటుంబ బాధ్యతగా భావించి డాక్టర్ జితేందర్ రావు స్వయంగా పర్యవేక్షించారు. ఆయన సతీమణి రేణుకతో కలిసి ఈ పుణ్యకార్యంలో పాల్గొని కార్యక్రమాన్ని ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగించారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య సంప్రదాయబద్ధంగా సాగిన ఈ క్రతువులో బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని మరణించిన వారి ఆత్మకు సద్గతులు కలగాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా డాక్టర్ రామరావు ధర్మపత్ని శ్రీదేవి (చిన్నమ్మ) తన భర్తతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. కుమార్తెలు శిరీష, హిమబిందు, ఇందిర ప్రియదర్శిని తమ కుటుంబ సభ్యులతో కలిసి నివాళులర్పించారు. అల్లుడు శశికుమార్‌తో పాటు కుటుంబ సభ్యులు సతీష్ కుమార్, శశికళ, జ్యోతి, సుహర్షి, హర్ష, చంద్రిక, ధనుష్ మరియు మనవడు, మనవరాళ్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రముఖులు డాక్టర్ టి.ఆర్.కే. రావు (డైరెక్టర్ జనరల్, మైనింగ్ నాగ్‌పూర్), కుటుంబ సభ్యులు, డాక్టర్ జితేందర్ రావు తల్లి రేవతి తదితరులు హాజరై నివాళులర్పించారు. కార్యక్రమం విజయవంతంగా సాగేందుకు శ్రీ సదాశివ రావు విష్ణుదాస్ విశేష కృషి చేశారు. ఆయన పర్యవేక్షణలో అన్ని ఏర్పాట్లు శాస్త్రోక్తంగా పూర్తి చేయబడ్డాయి. కుటుంబసభ్యులకర్తవ్యబోధ,భక్తి భావం కార్యక్రమం అంతటా ప్రతిబింబించాయి.

# శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో స్వామి వారి ఒడిబియ్యంతో భక్తులకు అన్న సంతర్పణ...





వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మార్చి 16

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని వలిగొండ రోడ్డులో గల శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో సోమవారం రోజున శ్రీ వెంకటేశ్వర స్వామికి చక్రస్థానం తనంతరం దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో స్వామి వారి ఒడిబియ్యాన్ని వండి భక్తులకు అన్నసంతార్పణ చేశారు. అదివారం రోజున శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి వారల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా దేవస్థాన కమిటీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గోశిక వినయ్,కౌన్సిలర్లు బత్తుల వాణి విప్లవ్ గౌడ్,ఊదరి యాదయ్య,కోయ్యడ శేఖర్,బత్తుల జయమ్మ దాసు,గడ్డం ఇందిర రాజారత్నం,పల్లె లావణ్య సురేందర్ రెడ్డి,చింతల ఉమామహేశ్వరి సాయిలు,పోలపల్లి లక్ష్మీ ముత్తయ్య,ఉడుగు జ్యోతి రమేష్,పిల్లలమర్రి మధుసూదన్,దేవాలయ కమిటీ అధ్యక్షుడు నాగిళ్ల రామచంద్రం,ఉపాధ్యక్షులు చింతల ప్రభాకర్ రెడ్డి,ఊదరి శ్యామ్ సుందర్,ప్రధాన కార్యదర్శి ఊదరి శంకర్,కోశాధికారి ఎలకరాజు నాగరాజు (మల్లేష్),ఉప్మాగుల శ్రీనివాస్,తోర్పునూరి నరసింహ గౌడ్,ఆరుట్ల లింగస్వామి,తొర్పునూరి మల్లేష్ గౌడ్,గట్టు పవన్,నకరకంటి శ్రీశైలం, ఊదరి మారయ్య,చెవగొని మహేష్, జక్కర్తి శేఖర్,నల్ల పర్వతాలు,ఉయ్యాల పల్లవి,గంగిరెడ్డి నాగలక్ష్మి,బత్తుల శ్రీశైలం గౌడ్,మంచికంటి భాస్కర్,గుజ్జల సురేందర్ రెడ్డి,అన్నెమోని గోవిందరాజు, ధర్మకర్తల మండలి బత్తుల విప్లవ గౌడ్,కాసుల వెంకటేష్,బాల్యం వెంకటాచల పతి,నల్ల గణేష్,ఆలయ అర్చకులు సంతోష్ కుమార్ శాస్త్రి,భక్తులు పాల్గొన్నారు.



## ఉప ముఖ్యమంత్రి కి శుభాకాంక్షలు తెలియజేసిన చల్లా నరసింహారెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చ్ 16 :

మన ప్రియతమ నాయకుడు తెలంగాణా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పాదయాత్ర చేపట్టి మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కేక్ కటింగ్ చేసి శు భాకాంక్షలు తెలియజేసిన రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టియుఎఫ్ఐడిసి చైర్మన్ చల్లా నరసింహారెడ్డి ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కవితా బాల్ రెడ్డి విజవర్ధన్ రెడ్డి కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు రోహిత్ రెడ్డి కర్మాంఘాట్ హనుమాన్ టెంపుల్ డైరెక్టర్ సంతోష్ మాజీ డైరెక్టర్ వెంకటేష్ శేఖర్ రెడ్డి పరుశరామ్ తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి రాష్ట్ర నాయకులు కొలను శంకర్ రెడ్డి కి శుభాకాంక్షల వెల్లువ

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చ్ 16 : బిజెపి రాష్ట్ర కోఆపరేటివ్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు గా ప్రజా పోరాటాల ముద్దుబిడ్డ 39 సంవత్సరాలుగా ఒకే పార్టీ లో ఉంటూ హిందుత్వ నాయకులు కోలన్ శంకర్ రెడ్డి ని నియమించిన సందర్భంగా బాలాపూర్, సాయినగర్, మల్లాపూర్ బిజెపి శ్రేణులు శాలువాలు పూల మాలలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారుపారు

# ప్రొఫెసర్ డా. పడాల తిరుపతికి "బెస్ట్ ఇండియన్ గోల్డెన్ పర్సనాలిటీ అవార్డు"

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 16

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణానికి చెందిన పడాల తిరుపతి ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (ఆటోనమస్) కరీంనగర్‌లోని బోటనీ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. పడాల తిరుపతి గారికి ప్రకటించిన "బెస్ట్ ఇండియన్ గోల్డెన్ పర్సనాలిటీ అవార్డు" లభించింది. ఈ సందర్భంగా కళాశాలలో బోటనీ విభాగాధిపతి ప్రొఫెసర్ తిరుకోవెల శ్రీనివాస్ గారు మరియు మైక్రోబయాలజీ విభాగాధిపతి డా. రౌతు రాధాకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బోటనీ విభాగాధిపతి ప్రొఫెసర్ తిరుకోవెల శ్రీనివాస్ మాట్లాడుతూ, డా. పడాల తిరుపతి విద్యా రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్నారని తెలిపారు. విద్యార్థుల ఉన్నత విద్యాభివృద్ధి కోసం ఎం.ఎస్.సి ప్రవేశ పరీక్షలకు ఉచిత కోచింగ్ తరగతులు నిర్వహించడం, విద్యార్థుల విజ్ఞానాన్ని పెంపొందించేందుకు ఔషధ మొక్కల ప్రాముఖ్యతపై వెబినార్లు, అలాగే ఇతర శాస్త్రీయ అంశాలపై ఆన్‌లైన్ వెబినార్లు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమైన మార్గదర్శకత్వం అందిస్తున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా డా.పడాల తిరుపతి నేషనల్ సర్వీస్ స్కీమ్ (ఎన్ఎస్ఎస్) ప్రోగ్రామ్ ఆఫీసర్‌గా సేవలందిస్తూ, జాతీయ ఐక్యతను పెంపొందించే నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంపెయిన్, ధర్మశాల, గ్రామీణ అభివృద్ధి అవగాహన కార్యక్రమాలు, అలాగే ఇతర గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించి సమాజంలో మంచి చైతన్యం తీసుకువచ్చారని తెలిపారు. సమాజంలో ఉన్న చెడు అలవాట్ల నిర్మూలన కోసం అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలను పేద ప్రజలకు చేరవేయడం వంటి




కార్యక్రమాలలో కూడా చురుకుగా పాల్గొంటున్నారని పేర్కొన్నారు. ఈ సేవలకుగాను పడాల తిరుపతికి ఈ అవార్డు లభించడం గర్వకారణమని ఆయన అన్నారు. అనంతరం మాట్లాడిన డా. పడాల తిరుపతి తనకు లభించిన ఈ గౌరవం తన వ్యక్తిగత కృషికి మాత్రమే కాకుండా సహచర అధ్యాపకుల సహకారం, కళాశాల పరిపాలన ప్రోత్సాహానికి కూడా చెందినదని తెలిపారు. భవిష్యత్తులో కూడా విద్యా, సామాజిక సేవ కార్యక్రమాలలో మరింత చురుకుగా పాల్గొంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డా. ఎం.డి. థేర్ హుస్సేన్, శ్రీమతి కె. కళా జ్యోతి, డా. బుంగా తిరుపతి, ఎం.డి. తాజుద్దీన్, ఎ. స్వరూపా రాణి తదితరులు పాల్గొని డా. పడాల తిరుపతి ని అభినందించారు. అదేవిధంగా అన్ని విభాగాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొని డా. పడాల తిరుపతి కి అభినందనలు తెలిపారు.

# "కళారత్న నేషనల్ అవార్డ్" అందుకున్న నక్క పోచ రాజయ్య ( నక్క రాజు)

**బహుజన సాహితీ వేత్తలను గుర్తించడమే మన బి.ఎస్.ఎ. లక్ష్యం**

**- సౌత్ ఇండియా నేషనల్ కాన్ఫరెన్స్ లో బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ**

**- తెలంగాణ అమర వీరుల త్యాగాలను చాటి చెప్పిన డా.దరువు ఎల్లన్న**

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 16

జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రానికి చెందిన నక్క పోచ రాజయ్య (నక్క రాజు) ఆదివారం సాయంత్రం తిరుపతి లోని జి.ఎస్.కె.ఆర్. భవన్ లో బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ చేతుల మీదుగా "కళారత్న నేషనల్ అవార్డ్" అందుకున్నారు. బహుజన జాతీయవాది మాన్యశ్రీ కాన్షీరామ్ జయంతి సందర్భంగా తిరుపతిలో 18వ జాతీయ స్థాయి సాహితీ వేత్తల సదస్సు, అవార్డుల ప్రధానోత్సవ సభను బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో ఆ సంస్థ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. దాదాపు గత రెండు దశాబ్దాలుగా నక్క పోచ రాజయ్య (నక్క రాజు) చేస్తున్న కళా ప్రదర్శనలు, ఆధ్యాత్మిక, ఉద్యమ కళా ప్రదర్శనలు, 24 గంటల నిర్విరామ గాన స్వరాభిషేకం, తెలంగాణ ఉద్యమ కారునిగా అందించిన ఉద్యమ కార్యక్రమాలు, నేటికీ సమాజ హితం కోసం ఆయన చేస్తున్న ప్రజా అవగాహన కార్యక్రమాలను, సదస్సులను, యువత గంజాయి, డ్రగ్స్ లకు అలవాటు పడుతున్న నేపథ్యంలో వాటి నివారణ కోసం సదస్సులు, మహిళలకు, బాలికలకు భరోసా లాంటి కార్యక్రమాలను నిర్వహించడం లాంటి అతని గొప్ప కలలను గుర్తించి ఈ "కళారత్న నేషనల్ అవార్డ్" అందించడం జరిగిందని బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ తెలిపారు. బహుజన సాహితీ వేత్తలను గుర్తించడమే మన బి.ఎస్.ఎ. లక్ష్యం అని తెలిపారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న దరువు ఎల్లన్న



మాట్లాడుతూ ఈ తెలంగాణ అమర వీరుల త్యాగాలను చాటి చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, కేరళ, పుదుచ్చేరి తదితర రాష్ట్రాల డెలిగెట్స్ తో పాటు వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన బహుజన సాహిత్య అకాడమీ ప్రతినిధులు, పలువురు ప్రముఖులతో పాటు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సాంస్కృతిక శాఖ సలహాదారుల కమిటి మెంబర్ డా.దరువు ఎల్లన్న, తెలంగాణ రాష్ట్ర కో - ఆర్డినేటర్ విష్ణు, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కనుకుట్ల విజయ కుమార్, ప్రముఖ అంబేద్కరిస్ట్ ఉద్యమ నాయకులు మామిడిపల్లి బాపన్న, ప్రముఖ రచయిత, కర్ణాటక రాష్ట్ర అధ్యక్షురాలు ఎన్.డి.వెంకమ్మ, కేరళ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కళారాణి, తమిళనాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు పివి రాజేషన్, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.ఎన్. వర ప్రసాద్ లతో పాటు వివిధ రాష్ట్రాల, జిల్లాల బాధ్యులు, జాతీయ అవార్డుల సెలెక్షన్ కమిటి సభ్యుడైన సేవా రత్న అవార్డు గ్రహీత, ప్రముఖ ఉద్యమ కారులు చుక్క గంగారెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులు గడ్డం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రెండు ద్విచక్ర వాహనాల దొంగతనం కేసులో ఇద్దరు అరెస్ట్ మూడు వాహనాలు స్వాధీనం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 16: ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి మూడు వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కరీంనగర్ జిల్లాకు చెందిన చిరుమల్ల రాజ్ కుమార్ అనే సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ కేసులో నిందితులుగా అరొల్ల భారత్ (24), డామెర కార్తిక్ (22)లను గుర్తించి అరెస్ట్ చేశారు. అరొల్ల భారత్ సిద్ధిపేటలో జన్మించి ప్రస్తుతం హైదరాబాద్‌లో ఉడాన్ కంపెనీలో డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్నాడు. డామెర కార్తిక్ రామంతాపూర్‌కు చెందినవాడు, బ్యాండ్ మాస్టర్‌గా పనిచేస్తున్నాడు.పోలీసుల విచారణలో ఇద్దరూ స్నేహితులుగా ఉండి ధూమపానం, గుట్కా వంటి చెడు అలవాట్లకు బానిసలై తక్కువ ఆదాయంతో విలాసవంతమైన జీవితం గడపడానికి సులభంగా డబ్బు సంపాదించేందుకు ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడినట్లు వెల్లడైంది. ఇద్దరూ ఇళ్ల ముందు, షాపుల ముందు లేదా రోడ్డు పక్కన పార్క్ చేసిన వాహనాల తాళాలు బలవంతంగా విరగగొట్టి దొంగతనాలు చేసి తెలియని వ్యక్తులకు విక్రయించేవారని పోలీసులు తెలిపారు.పోలీసులకు అందిన సమాచారం మేరకు మార్చి 15న అంబర్‌పేట్ డీడీ కాలనీలో ఇద్దరినీ అదుపులోకి తీసుకుని విచారణ చేయగా మూడు దొంగతనం చేసిన వాహనాలు స్వాధీనం చేసుకున్నారు.



అందులో హీరో గ్లామర్,హోండా యాక్టివా,హోండా డియో వాహనాలు ఉన్నాయి. నిందితులను సోమవారం అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు.ఈ కేసును విజయవంతంగా ఛేదించిన ఓయూ సిటీ పోలీస్ స్టేషన్ డిఐ ఎన్. లెనిన్ బాబు, క్రైమ్ సిబ్బంది డీఎస్ఐ డి.కృష్ణ,కె.రాజు,శ్రీనివాస్,సత్యనారాయణ, విజయకుమార్, డి.వెంకటేష్ తదితరులను ఏసిపి జగన్, ఇన్స్పెక్టర్ మహేష్ అభినందించారు.

# వంద పడకల ఆసుపత్రిని పూర్తి చేయాలని ధర్నా,కలెక్టర్ కు వినతి.

**సిపిఎం పార్టీ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్**

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మార్చి 16

చౌటుప్పల్ మండల కేంద్రంలోని వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులు పూర్తి చేసి, వైద్యులను నియమించి, త్వరగా వైద్య సేవలు అందించాలని సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం చౌటుప్పల్ లోని ప్రభుత్వ ఆసుపత్రి ముందర ధర్నా, కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ చౌటుప్పల పరిసర ప్రాంతాల లో 8 మండలాల ప్రజలు చౌటుప్పల్ ప్రాంతం నుండి హైవే రోడ్డు ఉండడంవల్ల, అనేక వాహన ప్రమాదాలు జరుగుతుండడంతో, ఇటు ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన వైద్యము లేక, అటు హైదరాబాదుకు వెళ్లి ప్రైవేటు ఆసుపత్రిలో వైద్యం చేయించుకోలేక ఆర్థిక భారం తో సరైన సమయానికి ఆసుపత్రికి చేరలేక మరణించడం జరుగుతుంది. ఆ ఉద్దేశంతోనే గత ప్రభుత్వం 36 కోట్ల తో వంద పడకల ఆసుపత్రిని ప్రారంభించడం జరిగింది. కానీ ప్రభుత్వం మరియు అధికారుల నిర్లక్ష్యం వల్ల సంవత్సరాలు గడుస్తున్న ఆస్పత్రి ప్రారంభానికి నోచుకోలేక పోతుందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి వంద పడకల ఆసుపత్రిని నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేసి అన్ని రకాల వైద్యులను, నియమించి వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం




యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ ధర్నా లో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, అవ్వా రి రామేశ్వరి, చౌటుప్పల్ 16వ వార్డు కౌన్సిలర్ బత్తుల జయమ్మ దాసు, నాయకులు బండారు నరసింహ ,బత్తుల దాసు, ఆదిమూలం నందీశ్వర్, ఆకుల ధర్మయ్య, కందగట్ల ఆనంద్, సప్పిడి శ్రీనివాసరెడ్డి, చికూరు ఈ దయ, ముగదాల రాములు, ఎండి జానీ, సోమరాజ్, యాదయ్య, పంతంగి సంధ్య సుర్వి వెంకటేష్ యాదమ్మ సుర్వి జయమ్మ పాల్గొనడం జరిగింది.

# కాంగ్రేస్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

**రాయికల్ లో బీజేపీ నాయకుల నిరసన**

**తహసీల్దార్ కు వినతి పత్రం అందజేత**

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 16

భారతీయ జనతా పార్టీ రాయికల్ మండల, పట్టణ అధ్యక్షులు కుర్మ మల్లారెడ్డి, ఆకుల మహేష్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా రాయికల్ పట్టణ కౌన్సిల్ సభ్యులు కల్లెడ ధర్మపురి, పుల్లె శ్రీధర్, తోపారపు ప్రశాంతి-సురేష్, కూనారపు మానస-భూమేష్, వేముల మౌనిక-రాము, మాజీ ఫాక్స్ చైర్మన్ ఏనుగు ముత్యంరెడ్డి వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయాలని, రైతు బందు 15000 ఇవ్వాలని, రైతు బోనస్ ఇవ్వాలని, మహిళలకు 2500 ఇవ్వాలని, పెన్షన్లు 4000 ఇవ్వాలని, విద్యార్థుల ఫీజు రెంబర్స్మెంట్ ఇవ్వాలని, అంబేద్కర్ అభయ హస్తం కింద దళితులకు 12000 ఇవ్వాలని, నిరుద్యోగ భృతి ఇవ్వాలని, ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు ఇవ్వాలని, కళ్యాణ లక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు తులం బంగారం ఇవ్వాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన గ్యారంటీలను అమలు చేయాలని భారతీయ జనతా పార్టీ రాయికల్ డిమాండ్ చేస్తూ నిరసన తెలియజేయడం జరిగింది. తహసీల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నవారు మండల అధ్యక్షుడు ఆకుల మహేష్, కుర్మ మల్లారెడ్డి, మండల,



పట్టణ ప్రధాన కార్యదర్శి ఏనుగు రవీందర్, కూనారపు భూమేష్, ఉపాధ్యక్షుడు అల్లే నర్సయ్య, సింగనీ సతీష్, కార్యదర్శి చందా రమేష్ ఎస్ టి మోర్చ నాయకులు బనావత్ తిరుపతి, ఉపాధ్యక్షులు ఉడుత రవీందర్, కార్యదర్శి నల్లాల శేఖర్, సామల్ల సతీష్, హాపవత్ గంగాధర్, అదిరెడ్డి, కార్యకర్తలు, తదితరలు పాల్గొన్నారు..



# అంజన్న స్వాములకు స్టీల్ గ్లాసుల వితరణ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 16పర్యావరణ పరిరక్షణ నే ధ్యేయంగా జగిత్యాల జిల్లా రాయికల్ మండలం మూటపెల్లి గ్రామంలోని అంజన్న స్వామి దీక్ష స్వాములకు సోమవారం రోజు మధ్యాహ్నం భిక్షా కార్యక్రమంలో భాగంగా గ్రామ మాజీ సర్పంచ్ బెక్కం తిరుపతి స్వాములకు స్టీల్ గ్లాసులను ఇవ్వడం జరిగింది. ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని అలాగే గ్రామంలో జరగబోయే ఏ శుభ కార్యక్రమాలకైనా స్టీల్ ప్లేట్లు, స్టీల్ గ్లాసులనే వాడాలని మన ఆరోగ్యాన్ని మనమే కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వార్డు సభ్యులు తోగరి లక్ష్మీనర్సయ్య, కంటే రఘు, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు అలుపట్ల లక్ష్మణ్, ముదిరాజ్ సంఘ అధ్యక్షుడు పిట్టల సునీల్, హనుమాన్ సేవా సమితి సభ్యులు తోగరి నర్సయ్య, మల్లేశం, హరీష్, రాజు, రాహుల్, శ్రీను, అర్జున్, ప్రణయ్, రిషి దీక్ష స్వాములు పాల్గొన్నారు.....



# ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చ్ 16 :

మహేశ్వరం నియోజకవర్గంలోని జిహెచ్ఎంసి పహాడీ షరీఫ్ డివిజన్‌లో మహమూద్ యాస్మిన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులు ఇఫ్తార్ విందు ద్వారా ఉపవాసం విరమించుకోవడం ఎంతో పవిత్రమైన సంప్రదాయం అని పేర్కొన్నారు. ఈ పవిత్ర నెలలో అందరూ సౌహార్దతతో కలిసి ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం సమాజ ఐక్యతకు దోహదపడుతుందని తెలిపారు. అదేవిధంగా ముస్లిం సోదర సోదరీమణులకు ముందస్తుగా రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పహాడీ షరీఫ్ మరియు జలపల్లి డివిజన్లకు చెందిన మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా వాసవి క్లబ్ వనిత క్లబ్ దేవరకొండ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు జయంతి

దేవరకొండ మార్చి 16 వార్త మిర్రర్::

వాసవి క్లబ్ వాసవి వనిత క్లబ్ గ్రేటర్ దేవరకొండ ఆధ్వర్యంలో ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ పున్నా శైలజ వెంకటేశ్వర్లు మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ విచ్చేసి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి కళ్యాణమండపం అధ్యక్షులు వాసా వెంకటేశ్వర్లు వాసవి వనిత క్లబ్ గ్రేటర్ దేవరకొండ అధ్యక్షులు పందిరి వెంకన్న జ్యోతి డిస్టిక్ జాయింట్ ట్రెజరర్ ర్ ఆలంపల్లి పద్మ నీలా సంజీవకుమార్ వాసవి వనిత క్లబ్ కోశాధికారి ఆలంపల్లి శిరీష వాసవి క్లబ్ కార్యదర్శి బెలిదే రవీందర్ ఆలంపల్లి మురళి ఐపీసీ లకుమారపు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# మార్చి 20 న రాయికల్ మండల స్పోర్ట్స్ స్కూల్ సెలెక్షన్స్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 16

మార్చి 20 న జగిత్యాల జిల్లా రాయికల్ మండల స్పోర్ట్స్ స్కూల్ సెలెక్షన్స్. ఈ నెల 20వ తేదీన స్పోర్ట్ స్కూల్ లో 4 వ తరగతి అడ్మిషన్ కొరకు ఆన్లైన్ లో రిజిస్ట్రేషన్ చేసుకున్న విద్యార్థిని విద్యార్థులు అల్లీపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉదయం 9గంటలకు రిజిస్ట్రేషన్ ఫారం తో రిపోర్ట్ చేయవసిందిగా మండల విద్యాధికారి రాఘవులు తెలిపారు. ఇందులో పాల్గొనే విద్యార్థులకు 1. 30 మీటర్ల పరుగు, 2. స్టాండింగ్ బ్రాడ్ జంప్,3.వర్టికల్ జంప్,4. 800 మీటర్ల పరుగు 5. ఫ్లెక్సీ బిలిటిటీ టెస్ట్, 6. మెడిసిన్ బాల్ త్రో,7. షటిల్ రన్ నందు పోటీలు నిర్వహించి సెలెక్షన్స్ నిర్వహించ బడును. మిగతా వివరాలకు క్రిష్ణ ప్రసాద్ పిడి ని 9440037393 నీ సంప్ర దించగలరని తెలిపారు.



# నిరుపేద కుటుంబాలకు నిత్యవసర సరుకుల పంపిణి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 26జగిత్యాల జిల్లా రాయికల్ స్నేహం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో సుమారు 35 నిరుపేద కుటుంబాలకు నిత్యవసరాల సరుకుల భాగంగా కూరగాయలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్ట్ ఫౌండర్ సందెల విక్రమ్ మాట్లాడుతూ ఫంక్షన్లో మిగిలిన ఆహారాన్ని వృధా చేయకుండా, నిరుపేదల ఆకలి తీర్చడానికై మా యొక్క ట్రస్టును సంప్రదించగలరని చెప్పడం జరిగింది. మా యొక్క ట్రస్ట్ కు సహకరించిన దాతల కుటుంబానికి మా యొక్క ధన్యవాదాలు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఫౌండర్,అధ్యక్షులు సందెల విక్రమ్, ట్రస్టు సభ్యులు కాదాసు అన్వేష్, రాస నాగరాజు, కలమడుగు కార్తిక్, తదితరులు పాల్గొన్నారు.